# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 179 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 26 జూన్ 2025


## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం




## బోనాల ఉత్సవాలకు 20కోట్లు విడుదల: మంత్రి పొన్నం




## స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన
# అనిశ్చితి

- మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణ పూర్తి చేయండి







**హైదరాబాద్,జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితి తొలగింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. గత కొంత కాలంగా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు జరగకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు. ఈ అంశంపై ఆరుగురు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం హైకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ తరపున న్యాయవాదులు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం మరో 30 రోజుల గడువు అవసరం అని తెలపడంతో హైకోర్టు ఆ అభ్యర్థనని పరిగణనలోకి తీసుకుంది. దీనితో రిజర్వేషన్ల

మిగతావి 2లో



## నేటి నుంచి నగరంలో
# బోనాల సందడి

● తొలి బోనం గోల్కొండతో ప్రారంభం
● నెలరోజుల పాటు బోనాల జాతర

**హైదరాబాద్,జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** నేటి నుంచి ఆషాడం ప్రవేశంతో జంటనగరాల్లో బోనాల సందడి మొదలు కానుంది. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా ప్రకటించినది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లో ఉన్న అమ్మవార్లకు భక్తులు బోనం సమర్పించి

మిగతావి 2లో

## తెలంగాణ రైజింగ్-2047కు
# ప్రశంసలు

- నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి
- సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ



**హైదరాబాద్,25(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమిీలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చు కున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ ఈ విజన్‌కు సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047పై సీఎం రేవంత్ రెడ్డిని టోనీ ప్రశంసించారు. రే తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశిరచుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమిా, పెట్టుబడుల సాధన,

మిగతావి 2లో



## ఎమర్జెన్సీ బాధలు అనుభవాలపై పుస్తకం

- ఎక్స్ వేదికగా వెల్లడించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో ఎమర్జెన్సీ విధించి జూన్ 25తో 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాడు ఎదురైన పరిస్థితులు, ఇబ్బందులపై 'ది ఎఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా మోడీ వెల్లడించారు. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంలో తన ప్రయాణం ఎలా సాగిందో డైరీలో ఉందని చెప్పుకొచ్చారు. ఎమర్జెన్సీ కాలంలో చాలామందికి

మిగతావి 2లో

## మెట్రో విస్తరణపై
# కేంద్రం నిర్లక్ష్యం

- కేబినేట్‌లో చర్చించకపోవడం విచారకరం
- ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోరా..?
- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**న్యూఢిల్లీ, 25(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక పర్యాయాలు కేంద్రమంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం విచారకరమన్నారు. తాజాగా కేబినేట్‌లో ఈ అంశం చర్చించక పోవడం తెలంగాణకు తీరని అన్యాయమని భావిస్తున్నామని అన్నారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు.

మిగతావి 2లో



## బనకచర్లను చట్టపరంగా
# అడ్డుకుంటాం

- అధికారులతో సమిీక్షించిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,25(పిసిడబ్ల్యూ న్యూస్):** చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ నెల 30వ తేదీన ప్రజాభవన్‌లో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్డీఎస్ఏ కన్‌స్టలెంట్‌గా వ్యహరిస్తోందని చెప్పారు. సత్వరమే నాగార్జునసాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం సమిక్ష సమావేశం నిర్వహించారు. బనకచర్లతో సహా పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్

మిగతావి 2లో

## బనకచర్ల గురించి మాట్లాడే
# అర్హత కాంగ్రెస్‌కు లేదు

- బహిరంగ చర్చకు ఎక్కడికి రావాలో చెప్పండి
- సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్



**సిద్ధిపేట,జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** బనకచర్ల ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, కావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు. మళ్లీ పదేళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా రేవంత్‌రెడ్డి చేశారని

మిగతావి 2లో

## సమాజం నుంచి డ్రగ్స్‌ను
# దూరం చేయాలి

- తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది
- పోలీసులు మరింత కఠినంగా వీటిని అణచివేయాలి
- యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు అవుతున్నా రన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకంపై

మిగతావి 2లో

## తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నారు టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ , తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లోని స్పష్టత నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ టోనీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తారని టోనీ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎంవోకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ భారత ప్రతినిధిని సంప్రది ంచాలని సీఎం రేవంత్ రెడ్డికి టోనీ బెయిర్ సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టోనీ బెయిర్ తెలిపారు.

## ఎమర్జెన్సీ బాధలు అనుభవాలపై పుస్తకం

(మొదటి పేజీ తరువాయి)

అనుభవాలు ఉన్నాయని.. ఎన్నో కుటుంబాలు బాధపడ్డాయని గుర్తుచేశారు. ఆనాటి పరిస్థితుల్ని యువతకు అవగాహన కల్పించాలని కోరారు. చీకటి రోజులను సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో 1975 నుంచి 1977 వరకు చీకటి రోజులుగా మోడీ అభివర్ణించారు. ఆనాటి పరిస్థితులపై మోడీ తొలి రాజకీయ జీవితంపై బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ 'ది ఎమర్జెన్సీ డైరీస్-ఇయర్స్ దట్ ఫోర్జ్డ్ ఎ లీడర్' పేరుతో కొత్త పుస్తకాన్ని ఆవిష్కరించింది. మోడీ వ్యక్తిగత జీవితం..రాజకీయ ప్రస్థానం..రాజకీయ నిరంకుశత్వాన్ని ప్రతిఘటించడం లో.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో మోడీ పాత్ర ఏంటన్న విషయాలు ఈ పుస్తకంలో పొందిపరిచారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంలో ఎమర్జెన్సీని ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా మోడీ ఎలా ఎదుర్కొన్నారో.. వాటి గురించి వివరణాత్మకంగా పుస్తకంలో ఉన్నాయని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ వెల్లడించింది. ఇక మోడీతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తుల అభిప్రాయాలను కూడా ఇందులో పొందిపరిచారు. దేశంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి గురించి ఇలా పుస్తకం ముద్రించడం మొదటి ప్రయత్నంగా పేర్కొంది.

## మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామ న్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ద

## బోనాల ఉత్సవాలకు 20కోట్లు విడుదల: మంత్రి పొన్నం



**హైదరాబాద్,జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** జంటనగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.20కోట్లు మంజూరు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని 2,783 ఆలయాలకు వివిధ కార్యక్రమాలు నిర్వహణ కోసం నిధులను చెక్కుల రూపంలో జారీ చేసిందన్నారు. ఆషాఢ మాసంలో ముందుగా నగరంలోని గోల్కొండ బోనాలు జూన్ 29న జులై 1, 2 తేదీల్లో బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, జులై 13, 14 తేదీల్లో శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం బోనాలు, జులై 20న లాల్ దర్వాజా బోనాలు.. జులై 23న చార్మినార్ భాగ్యలక్ష్మి బోనాలు, మిగిలిన దేవాలయాల్లో ఈ ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు.

## బనకచర్లను చట్టపరంగా అడ్డుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘంగా చర్చించారు. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పను లను పునరుద్ధరిస్తామని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులని కేటాయించామని తెలిపారు. టన్నెల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన టన్నెల్ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహరా జులైలో చేరారని తెలిపారు. నీటిపారుదల శాఖ సలహా దారుడిగా జనరల్ హార్బల్ సింగ్‌కు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా జనరల్ హార్బల్ సింగ్ పనిచేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు మరో 60 రోజులు కావాలన్న రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థనకు కూడా కోర్టు అంగీకారం తెలిపింది. దీనివల్ల కలిపి గరిష్ఠంగా 90 రోజుల లోపుల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనితో, 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై పడనుంది. స్థానిక పాలన లోపిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రజాప్రతినిధులు లేని పాలన వల్ల గ్రామీణాభివృద్ధి ఇబ్బందిగా మారుతుందని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, పథకాల అమలు జాప్యం కావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారు కోర్టుకు విన్నవించుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు ఇచ్చారు. తొలుత పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం. ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరు స్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి' అని కోరారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. ప్రక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున... ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.

## నేటి నుంచి నగరంలో బోనాల సందడి

(మొదటి పేజీ తరువాయి)

మొక్కులు చెల్లించుకోనున్నారు. నెల రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేసింది. గోల్కొంట కోటలో బోనాలు మొదట ప్రారంభించే సంప్రదాయం వస్తుంది. దీంతో గోల్కొండ బోనాలతో సందడి మొదలు కానుంది. గురువారం మొదలు కానున్న ఈ సందడిలో భాగంగా ఆదివారం గోల్కొండ బోనాలు జరగనున్నాయి. బోనాలు సంప్రదాయం ప్రకారం ప్రసిద్ధి చెందిన గోల్కొండ కోటలోని శ్రీఎల్లమ్మ (జగదాంబిక) ఆలయంలో ప్రారంభం కావడం ఆనవాయితీ. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో అమావాస్య తర్వాత వచ్చే గురువారం, లేదా ఆదివారం బోనాలు ప్రారంభవవుతాయి. అయితే, ఈ నెల బుధవారం అమవాస్య కావడంతో ఆ తర్వాత రోజు గురువారం బోనాల జాతర మొదలు కానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేస్తుంది. బోనాలు ఉత్సవాలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీజగదాంభిక ట్రస్టు బోర్డు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ సమీక్ష చేశారు. గురువారం నుంచి జూలై 24వతేదీ వరకు తెలంగాణలో బోనాల జాతర జరుగనుంది. నెలరోజుల పాటు ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. వీరికోసం గోల్కొండ కోటలోని అక్కన్న మాదన్న కార్యాలయాలు, బాడిగార్డ్స్ లైన్స్ ప్రాంతాలు సిద్ధం చేస్తున్నారు. పూజల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహిస్తారు. చోటాబజార్‌లోని ఆలయం పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, ఘట్టం ఊరేగింపు, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు నిర్వహిస్తారు. ఇవన్నీ గోల్కొండ కోటపైకి చేరిన తర్వాత ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనం అమ్మవారిక సమర్పిస్తారు. కోటలో బోనాల జాతర జరుగనుండ డడంతో గోల్కొండ కోట పాలన చూస్తున్న కేంద్ర పురావస్తు శాఖ పలు మార్పులు చేయనుంది. బోనాలు జరిగే ఆది వారం, గురువారం రోజుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. కోటలో ప్రతీ రోజు రాష్ట్ర పర్యాటక సంస్థ రెండు లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహిస్తుంది. ఆదివారం, గురువారాలు మొదటి షోను రద్దు చేస్తారు. రెండవ షో 8 గంటల నుంచి యధావిధిగా ఉంటుంది.

## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సంధ్బంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత , కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్ గ్రూప్స్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నపుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త విషయాలు

**హైదరాబాద్,జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):**ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా 2023 నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఏకంగా 4013 పోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసినట్లుగా ప్రణీత్ రావు అండ్ టీమ్ అంగీకరించారు. అందులో 618 మంది పొలిటికల్ లీడర్ల ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలుస్తోంది. 618 మందిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ , పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులు ఉన్నారు. రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, బండి సంజయ్ ఆయన కుటుంబ సభ్యులు, ఈటెల రాజేందర్ ఆయన కుటుంబ సభ్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. త్వరలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం , మర్రి శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి , మర్రి జనార్ధన్ రెడ్డి, తాటి కొండ రాజయ్యలకు సిట్ నోటీసు ఇవ్వనుంది. ఐఏఎస్‌లు రోనాల్డ్ రాస్, గౌతంల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి. మొత్తం 618 మంది స్టేట్‌మెంట్లను కూడా పోలీసులు రికార్డ్ చేయనున్నారు. ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్ రికార్డింగ్‌లు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు కేవలం 2023 నవం బర్ నెలకు సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ డాటా మాత్రమే విచారణ అధికారుల వద్ద ఉంది. మిగిలిన డాటా మొత్తం కూడా ధ్వంసం అయిన విషయం తెలిసిందే. 618 మంది ఫోన్ల ట్యాపింగ్‌కు సంబం ధించి ఆధారాలను బట్టి ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్లను రికార్డు చేయగా.. మరికొంత మంది స్టేట్‌మెంట్లను కూడా రికార్డు చేయనుంది సిట్. ఇంతటి సంచలనమైన కేసును సీబీఐకు అప్పగించాలని, సీబీఐ విచారణలోనే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టేది లేదని, విచారణలో ఎవరి ప్రమేయం ఉన్నా అరెస్ట్ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఇప్పటి వరకు అధికారుల వరకు మాత్రమే విచారణ, అరెస్టులు జరుగగా.. అధికారుల వెనక ఉన్న అప్పటి బీఆర్ఎస్ నేతలు ఎవరనేది మాత్రం దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది. మరోవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ లీగల్ సెల్ చైర్మన్ దేవరాజు గౌడ్‌కు సిట్ బృందం నుంచి ఫోన్ వచ్చింది. దీంతో ఈరోజు బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన పీఏ కరుణాకర్ రెడ్డి, డ్రైవర్ అశోక్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ సిట్ ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో పలుమార్లు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఇంటిపై పోలీసుల రైడింగ్ కూడా జరిగింది.

## బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని హరీష్ రావు ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నిర్వహించడం లేదని ఆరోపించారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రశాంత్ పాటిల్‌కి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరీష్‌రావు వెంట ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్దాల్లో సీఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదామని అంటున్నా రని.. ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని.. తాను సిద్ధమని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్పు తాను రెడీ... రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు. అసెంబ్లీ నిర్వహించడం చేతగాక రేవంత్‌రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. మళ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు పూర్తిగా అధికారంలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అందరం కలసి ఐక్యతతో ముందుకు పోతేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధ్యమని హరీష్‌రావు పేర్కొన్నారు.

## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

- అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి
- కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన
- అధికారులకు సూచించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాల్యంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు.పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్‌ను విస్తృతం చేయాలి: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

● ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్



**హనుమకొండ, జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ని బుధవారం రోజున హనుమకొండ లోని ఎమ్మెల్యే గృహములో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలని బొచ్చు చందర్ కు సూచించారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లను గెలిపించుటకు కృషి చేయాలని చెప్పారు. హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్ ను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, హనుమకొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్ పి. యాదగిరి, పరకాల నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, జల్లెల్ల కృష్ణమూర్తి, కొక్కిరాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ గ్రామ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ప్రభుత్వ సూచనలు ప్రకారం చర్యలు తీసుకోవాలి

● భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారం ● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా, జూన్ 25(పి.సి.డబ్ల్యూ న్యూస్):** భూభారతి రెవెన్యూ గ్రామ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ప్రభుత్వ సూచనలు ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారం నిమిత్తం మొదటగా రాష్ట్రంలోని కొన్ని మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు, జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ( 39513 ) దరఖాస్తులు వచ్చాయని, ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం సంబంధిత వారికి నోటీసులు అందించి విచారణ చేసి పరిష్కారం చేయుటకు సిద్ధంగా ఉండాలని ఆయన తాసిల్దారులకు సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, వినోద్ కుమార్, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించిన చిట్యాల పోలీస్

**చిట్యాల, జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో చిట్యాల ఎస్ఐ 2 . ఈశ్వరయ్య స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ తో కలిసి విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించి తెలంగాణ ఆంటీ నార్కొటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 గురించి వివరించారు చిట్యాల ఎస్సై 2 మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్తు పదార్థాలు డ్రగ్స్ పై చాలా కఠినంగా వివరిస్తుందని అందుకోసం టోల్ ఫ్రీ నెంబర్ ని తీసుకు వచ్చిందని ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన సేవించిన అట్టి నెంబర్ కి కాల్ చేసి తెలుపగలరు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. విద్యార్థులు ఎవరు కూడా డ్రగ్స్ పారిన పడకూడదని డ్రగ్స్ వాడితే కలిగే అనర్థాలను వారికి వివరించారు, ఇట్టి కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి పోలీస్ కానిస్టేబుల్స్ లాల్ సింగ్ రంజిత్ క్రాంతికుమార్ మరియు మోడల్ స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు




# పరకాల గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ



**పరకాల, జూన్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా పరకాల శాఖ గ్రంథాలయానికి ఉపాధ్యాయులు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి సుమారు రూ. 5000 రూపాయాల విలువ అయిన వివిధ రకాల పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంథ పాలకులు డీ రాజేంద్ర ప్రసాద్‌కి అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యావేత్త ఎస్ వి విద్యా సంస్థల అధినేత డా. సిరికొండ శ్రీనివాస చారి మాట్లాడుతూ.. గ్రంథాల యాలు విజ్ఞాన భాండాగారాలు అని స్వాతంత్రోధ్యమం లో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిది అని అన్నారు. ఉపాధ్యాయులు కవి కామిడి సతీష్ రెడ్డి పరకాల గ్రంథాలయం కి స్వంతముగ పుస్తకాలు కొనుగోలు చేసి అందించడం అభినందనీయం అన్నారు ప్రతీ ఒక్కరు గ్రంథాలయం కి వచ్చి పుస్తకాలు చదివి ఉత్తమ పాఠకులుగా ఎదగాలని అన్నారు పుస్తక ప్రియులు సతీష్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకుని పరకాల గ్రంథాలయానికి తమ వంతుగా పుస్తకాలు బహుకరన చేయాలని గ్రంథాలయాన్ని కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రంథాలయం అభివృద్ధి కమిటీ ముఖ్య సలహా దారులు యడ్ల సుధాకర్ జర్నలిస్ట్ రేపాల నర్సింహా రాములు రంగ స్థల కళాకారులు ఏర్కొండ రామ దాసు బి ఎం ఎస్ సీనియర్ నాయకులు ఆడగాని జనార్ధన్ రావు గ్రంథాలయ సిబ్బంది అరుణ పాఠకులు నూతన్ యాట రాజేందర్ రవి సురేష్ నవీన్ శ్రీనివాస్ అజయ్ సుమలత మేఘన శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో జూలై 27 నుండి సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ

● నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్,జూన్25(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఈరోజు కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి సందర్శించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, వాటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం, వాటి పనితీరును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, కరీంనగర్ పట్టణ ప్రజలకు ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జులై 27, 2025 నుండి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షించి, అందుకు తగిన విధంగా చలాన్లు విధించబడతాయని స్పష్టం చేశారు. నగరంలో పౌరుల భద్రతను పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, మరియు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం ఈ చర్యల ముఖ్య ఉద్దేశ్యమని కమిషనర్ పేర్కొన్నారు. **సీసీ కెమెరాల పర్యవేక్షణలో గుర్తించే ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలు:** 1). ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్: ట్రాఫిక్ సిగ్నల్ దాటి ముందుకు వెళ్లడం. 2). హెల్మెట్ లేకుండా డ్రైవింగ్: ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం. 3). సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్: కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించకపోవడం. 4). రాంగ్ సైడ్ డ్రైవింగ్: వ్యతిరేక దిశలో వాహనం నడపడం. 5). డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ వాడకం: వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ ఉపయోగించడం. 6). ట్రిపుల్ రైడింగ్: ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం. అతివేగం / ర్యాష్ డ్రైవింగ్: అత్యంత వేగంగా లేదా ప్రమాదకరంగా వాహనం నడపడం. పైన పేర్కొన్న ఏ ట్రాఫిక్ నిబంధనను ఉల్లంఘించినా, వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు విధించబడతాయి అని కమిషనర్ హెచ్చరించారు. కావున, కరీంనగర్ నగర పౌరులు మరియు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించి, పోలీసులకు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, ఖరీముల్లాఖాన్, రమేష్, వెంకటేష్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారమిత ఎక్స్ ప్లోరిక పాఠశాల - కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్ పాయింట్ ఫలితాల్లో అద్భుత విజయం!

**కరీంనగర్ టౌన్ జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని జ్యోతినగర్ లోగల పారమిత ఎక్స్ ప్లోరిక ఇంటర్నేషనల్ స్కూల్ కి చెందిన 6వ తరగతి విద్యార్థులు ఇటీవల ప్రకటించిన కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్ పాయింట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభను కనబరిచారు. "ప్రైమరీ చెక్ పాయింట్ ఫలితాల్లో అంతర్జాతీయ స్థాయిలో సగటు 33వ స్థానం సాధించారు" విద్యార్థులందరూ ప్రతి సబ్జెక్టుల్లో 95% కంటే ఎక్కువ స్కోర్ సాధించారు, పాఠశాల ప్రిన్సిపాల్ శర్మిష్ఠ తెలిపారు. పాఠశాల చైర్మన్ డా,, ఈ ప్రసాద్ రావు మాట్లాడుతూ "ఈ విజయంతో కరీంనగర్ విద్యార్థుల ప్రతిభ అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. ఇది కేవలం విజయం కాదు చరిత్ర!" అని విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో విజయోత్సవం నిర్వహించారు. విజేతలందరికీ ప్రశంసా పత్రాలు, మెమెంటోలు పంపిణీ చేయబడ్డాయి. తల్లిదండ్రులు, టీచర్లు, మేనేజ్మెంట్ సభ్యుల సమక్షంలో విద్యార్థుల విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, ప్రాచి, అనూకర్ రావు,వినోద్ రావు, రమణ, వి యు యం.ప్రసాద్, హనుమంతరావు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మిష్ఠ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.







# విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనకు అవగాహన


**గంగాధర, జూన్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోఈరోజు గంగాధర మండలం ఒడ్యారం గ్రామంలోనీ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో గంగాధర ఎస్సై వంశీకృష్ణ గారు పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల పట్ల,వాటి వాడకం వల్ల కలిగే నష్టాలను జీవితంపై అవి చూపే ప్రభావం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎం ఈ ఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచన



**గంగాధర, జూన్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లోఈరోజు గంగాధర మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో గంగాధర ఎస్సై వంశీకృష్ణ గారు పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ పట్ల,వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలను జీవితంపై అవి చూపే ప్రభావం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించి వాటిపై విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుడుంబా స్వాధీనం : ఇద్దరి అరెస్ట్



**పరకాల, జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని శాయంపేట మండలం పత్తిపాక, గీసుకొండ మండలం మనుగొండ వద్ద నిర్వహించిన రూట్ వాచ్ లలో పత్తిపాక కు చెందిన బచ్చల ప్రభాకర్ వద్ద నుండి (20) లీటర్లు గుడుంబా ఒక బైక్, సంగెం మండలం నల్లబెల్లి కి చెందిన గుగులోత్ మోహన్ వద్ద నుండి (10) లీటర్లు గుడుంబా ఒక బైక్ ను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి అనంతరం వారి ని తహసిల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ ఎస్ ఐలు జ్యోతి, సులోచన తెలిపారు. ఈ రూట్ వాచ్ లో సిబ్బంది శ్రీనివాస్, విజయ్ కుమార్, సత్తయ్య, రవీందర్ పాల్గొన్నారు.





## గంగాధరలోని గ్రానైట్ క్వారీలలోనీ Explosive Magzinesలలో ASP శుభమ్ ప్రకాష్ ఆకస్మిక తనిఖీలు

**గంగాధర, జూన్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గట్టుభూత్కూరు, ఓద్యరం, గర్షకుర్తి, చిన్న అచ్చంపల్లి గ్రామంలోనీ గ్రానైట్ క్వారీ లలోనీ Explosive Magzines లలో కరీంనగర్ రూరల్ ఏ ఎస్ పి శుభమ్ ప్రకాష్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది.క్వారీ లలో ఉపయోగించే పేలుడు పదార్థాలు వాటి expiry date,నిల్వ ,సరఫరా, లైసెన్స్ లాంటి అనుమతులకు సంబంధించిన పత్రాలు తనికి చేసి,గ్రానైట్నీ పగులగొట్టడానికి వారు అవలంబించే విధానాలు లాంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు, ఈ తనికిలలో చొప్పదండి సి ఐ ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్సైవంశీ క్రిష్ణ గారు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ





**పరకాల, జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడేల్లి సదన్ కుమార్ తల్లి వీరమ్మ మంగళవారం అకాల మరణం చెందగా.., ఈ విషయం తెలుసుకుని, బుధవారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ వారి నివాసానికి చేరుకుని పార్థివదేవాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకురాజు, నాయకులు బొచ్చు జెమిని ఉన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి బాధితునికి అందజేసిన గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ

**గంగాధర, జూన్ 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మంగపేట గ్రామానికి చెందినా అనిల్ కుమార్ అనే వ్యక్తి మొబైల్ పోగొట్టుకోగా మొబైల్ యొక్క IMEI నంబర్‌ను CEIR పోర్టల్‌లో నమోదు చేసి మొబైల్ ఫోన్ ను తిరిగి రికవరీ చేసి బాధితునికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా గంగాధర ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ మొబైల్ పోగొట్టుకున్నట్లయితే వారు CEIR పోర్టల్‌లో మొబైల్ యొక్క పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ను రికవరీ చేయడం జరుగుతుందని కావున ప్రజలు CEIR పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.



## మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టండి: ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు..




**హైదరాబాద్,జూన్25(పీసీడబ్ల్యూ న్యూస్):**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2025, సెప్టెంబర్ 30 లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించాలంటూ దాఖలైన 6 పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై 2025, జూన్ 23న హైకోర్టు ఇరువర్గాల వాదనలు విని తీర్పు రిజర్వ్ చేసింది.బీసీ రిజర్వేషన్ల వల్ల ఎన్నికల నిర్వహణ ఆలస్యమైందని, పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి నెల రోజుల గడువు కావాలని విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కోరింది. లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. ఇరువర్గాల వాదనల అనంతరం బుధవారం (జూన్ 25) జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం, ఈసీ అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని 2025, సెప్టెంబర్ 30లోగా అంటే మూడు నెలల్లోపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆదేశించారు. 30 రోజుల్లోగా వార్డుల విభజన చేయాలని సూచించారు. తెలంగాణలో 2024, జనవరి 31తో సర్పంచుల పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే. దాదాపు 15 నెలలు గడిచినప్పటికీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తాజా ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియ మొదలు కానుంది.

## పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారంలో రైతుల సంబరాలు

- ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ రైతులకు రైతు భరోసా అందించాం
- తెలంగాణ ప్రభుత్వానికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపిన "కాట"
- భారీ ర్యాలీ, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాట శ్రీనివాస్ గౌడ్









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**పటాన్‌చెరు నియోజకవర్గంలోని అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు విజయవంతంగా జమ కావడాన్ని పురస్కరించుకుని, జిన్నారం గ్రామంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్.కాటా మాట్లాడుతూ రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమణి, ఇచ్చిన మాట ప్రకారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన రైతుకు రైతు భరోసా నిధులు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాట శ్రీనివాస్ గౌడ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## యాదవులందరిని చైతన్య పరిచి యాదవుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతాం

- యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్



**కోరుట్ల జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవులను ఏకం చేసి రాజకీయ చైతన్యం తీసుకోచ్చి జనాభా దమా షా ప్రకారం యాదవులకు న్యాయంగా దక్కాల్సిన వాటాను దక్కించుకుని యాదవుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గన వేని మల్లేష్ యాదవ్ అన్నారు.ఇబ్రహీం పట్నం మండల కేంద్రం లోని యాదవ సంఘ భవనంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్య వర్గ సభ్యులు తొౌట్ల చిన్నయ్య యా దవ్ ,మ్యాదరవేనిరామంజనేయులు యాదవ్,అంకం శంకర్ యాద వ్,గుండెల నాగేష్ యాదవ్,ఇబ్రహీంపట్నం మండల నాయకులు పంతంగి వెంకటేష్ యాదవ్,ము క్కెర వేణు గోపాల్ యాదవ్ ,గంగుల మనోజ్ యాదవ్ ,దేశవేణి ల క్ష్మి నారాయణ యాదవ్ లతో కలి సి పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరి ష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు.అనం తరం ఇబ్రహీంపట్నం గ్రామ యాద వ సంఘ సభ్యులు సభ్యత్వం తీ సుకోగ వారికి ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ఇబ్రహీం పట్నం యాదవ సంఘ పెద్ద మ నుషులు,సభ్యులు ముక్కెర భీ మయ్య,పంతంగి చిన్న వెంకటి, ముద్దం చిన్న నర్సయ్య, ఒర్రె మ హేందర్, ముద్దం చిన్న మల్లయ్య, ముక్కెర రమేష్, గట్టు మల్లయ్య, ముక్కెర పెద్ద మల్లయ్య,రెబ్బటి మ ల్లయ్య పాల్గొన్నారు..





## నూతన మున్సిపాలిటీలతో సమగ్ర అభివృద్ధి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా ఏర్పరచడం ద్వారా సమగ్ర అభివృద్ధితోపాటు భవిష్యత్తు తరాలకు మెరుగైన పరిపాలన అందించడం సాధ్యమవుతుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.పటాన్చెరు మండల పరిధిలోని ఇంద్రేశం కేంద్రంగా నూతన మున్సిపాలిటీగా ఏర్పరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా ఇంద్రేశం గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద ఎత్తున కాలనీలు ఏర్పడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్ తో పాటు నూతనంగా ఇంద్రేశం, జిన్నారం కేంద్రాలుగా మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీల ద్వారా పరిపాలన వికేంద్రీకరణ జరగడంతో పాటు అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలు ఏర్పాటయితే పన్నుల భారం పెరుగుతుందని ప్రజలు అపోహలకు గురికావద్దని కోరారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంద్రేశం గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి, శివారెడ్డి, హరినారాయణ గౌడ్, నరసింహ రెడ్డి, సుశీల్, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## రైతు ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా..
- పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి రైతుకు రైతు భరోసా అందించాం..
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి రైతు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని. అర్హులైన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు అందించడంలో కీలక పాత్ర పోషించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా నిధులు విడుదలైన సందర్భంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు నిధులు విడుదల కాకపోవడంతో వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్లి. నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రైతు భరోసాతో పాటు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ రైతాంగానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, మతిన్, మల్లేష్ యాదవ్, విఠల్ రెడ్డి, మాధవ రెడ్డి, బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసి, చీకటి అధ్యాయానికి తెరలేపిన రోజు 1975 జూన్ 25...

- అధికారం నిలుపుకునేందుకు దేశంలో ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీ...
- చీకటి నిర్ణయం 21 నెలల పాటు దేశ ప్రజల పాలిట శాపమైంది.
- ఎమర్జెన్సీ.. రాజ్యాంగ హత్య దినంకు 50 ఏళ్లు...
- రాజ్యాంగాన్ని రాజకీయ స్వార్థం కోసం వాడుకున్నారు.. ఎన్నో సవరణలు చేశారు సెక్యులరిజం ను తెచ్చారు..
- 370 ఆర్టికల్ రద్దవుతుందని కళలో కూడా ఎవరు ఊహించలేదు..
- నేటి కరీంనగర్ జిల్లా .. ఒకప్పటి ఎలగందుల జిల్లా...
- ఇకపై ఏదైనా ఉద్యమం తలపెట్టిన ముందుండి నడిపిస్తా...
- సదస్సులో మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు వ్యాఖ్యలు...







**కరీంనగర్,జూన్25(పీసీడబ్ల్యూ న్యూస్):** స్వతంత్ర భారతదేశ చరిత్రలో దేశం ఎప్పుడు మరిచిపోలేని రోజు, ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసి చీకటి అధ్యాయానికి తెరలేపిన రోజు 1975 జూన్ 25 అని, అధికారాన్ని కాపాడుకునేందుకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ జూన్ 25 న ఎమర్జెన్సీ విధించిందని, ఆమె తీసుకున్న చీకటి నిర్ణయం ఏకంగా 21 నెలలపాటు దేశ ప్రజలకు శాపమైందని మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం రోజున కరీంనగర్లోని స్థానిక ఈ ఎన్ గార్డెన్స్ లో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సు జరిగింది. ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎమర్జెన్సీ అంటే ఇరవై ఒక్క నెలల నిర్బంధం మాత్రమే కాదు, నిర్బంధపు పిడికిలిలో కొన్ని తరాలవరకూ వినిపించే మనోరోదన ఉందని తెలిపారు.ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ చేదు జ్ఞాపకాలు, వెంటాడే పీడ కలలను గుర్తు చేసుకోవాల్సిన సమయమి దన్నారు. ఇందిరా గాంధీకి పోటీగా నిలబడి ఓడిపోయిన ప్రతిపక్ష అభ్యర్థి రాజ్ నారాయన్ 1975 లో అలహాబాద్ కోర్టులో కేసు దాఖలు చేశారని తెలిపారు. ఈ కేసు విషయంలో భారత ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినందుకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జగన్మోహన్ లాల్ సిన్హా ఆమెను పదవి నుంచి దిగిపోవాలని ఆదేశించి, ఎన్నికల్లో పాల్గొనకుండా ఆరేళ్లపాటు నిషేధం విధించారని,ఆ తీర్పును జీర్ణించుకోలేకనే ఇందిరాగాంధీ దేశంలో అత్యవసర పరిస్థితి , ఎమర్జెన్సీ విధించిందని తెలిపారు. ఎమర్జెన్సీ కారణంగా వాక్ స్వాతంత్రం తో పాటు ప్రజల రాజ్యాంగపరమైన హక్కులన్నీ రద్దయ్యాయని పేర్కొన్నారు. మీడియాపై కనివిని ఎరగని రీతిలో పూర్తిస్థాయి ఆంక్షలు కొనసాగాయని తెలిపారు. అనుమానం వస్తే చాలు ఎంతటి వారైనా ముందస్తు నిర్బంధంలోకి తీసుకోవడం పరిపాటిగా మారిందని, విపక్ష నేతలు అందరిని జైలు పాలు చేశారని వివరించారు. ప్రధానంగా ఎమర్జెన్సీ కాలంలో మీడియాపై ఇందిరా సర్కారు, ఆమె తనయుడు సంజయ్ గాంధీ ఉక్కు పాదం మోపారని, అందుకోసం ప్రివెన్షన్ ఆఫ్ పబ్లికేషన్ ఆఫ్ అబ్జక్షనబుల్ మేటర్ పేరుతో చట్టమే తెచ్చారన్నారు. డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్ , మెయింటెనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్ (మీసా ) వంటి చట్టాలతో ఎవరినైనా, ఎంతటి వారైనా కటకటాల్లోకి నెట్టారన్నారు. న్యాయ వ్యవస్థ హక్కులకు కూడా కోతపడిందని, విపక్ష నేతలను అరెస్టు చేయాలంటూ జారీ చేసే కార్య నిర్వాహక ఉత్తర్వులను న్యాయస్థానాలు సమీక్షించకుండా వాటి అధికారాలకు కత్తెర వేసి దుర్మార్గంగా వ్యవహరించారని పేర్కొన్నారు. జనాభా పెరుగుదల అడ్డుకట్ట వేసేందుకు దేశవ్యాప్తంగా లక్షలాదిమందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించారని తెలిపారు.అత్యాచారాలకి ఎమర్జెన్సీ కేరాఫ్ అయిందంటే అతిశయోక్తి కాదని. అత్యవసర పరిస్థితి అంటే అక్షరాలా పోలీసు రాజ్యమేన్నారు.50 ఏళ్ల కిందట దేశంలో రాజ్యాంగ హత్య జరిగిందని, ఎమర్జెన్సీ కాలం నాటి అరాచకాలు జాబితా చిన్నదేమీ కాదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. రాజ్యాంగాన్ని ఇందిరా కాంగ్రెస్ స్వార్థం కోసం వాడుకుందని, రాజ్యాంగంలో సవరణలు తీసుకువచ్చారని , లేని సెక్యులరిజంను రాజ్యాంగంలో కి చొ ప్పించారన్నారు. రాజ్యాంగాన్ని సదుద్దేశంతో వినియోగించినప్పుడే దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. దేశంలో 370 ఆర్టికల్ రద్దవుతుందని ఎవరు కూడా కలలో కూడా ఉంచలేదని తెలిపారు. అలాంటిది మోడీ ప్రభుత్వం చేసిందని, ఇది గొప్ప విషయం అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, దేశానికి అవసరమైన ఎన్నో ముఖ్యమైన అంశాలు కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం అధికారికంగా జరగాలన్నారు. నేటి కరీంనగర్ జిల్లా ఒకప్పటి ఎలగందుల జిల్లా పేరుపై ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇకపై ఏ ఉద్యమాన్ని చేపట్టిన తనకు బాధ్యతనిస్తే ముందుండి నడిపిస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షుడు భాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు ఎమర్జెన్సీ వ్యతిరేక దినం గురించి ఈ సందర్భంగా మాట్లాడారు. సదస్సు అనంతరం ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేసి, జైలు లో గడిపిన కరీంనగర్ ప్రముఖులను సన్మానించారు.

# ఊరికి ఉపకారం చేయాలనే ఆలోచన అభినందనీయం..!

**• టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్**







**కరవి, జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):**మనం ఎంత ఎదిగినా మూలాలు మరిచిపోకుండా మనం పుట్టిన ఊరుకు ఉపకారం చేయాలనే ఆలోచన కలిగి ఉండడం అభినందనీయమని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని సూదనపల్లి గ్రామానికి చెందిన అనేకమంది జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లి రకరకాల వృత్తులలో స్థిరపడ్డారు. కష్టపడి వారు ఎంచుకున్న రంగంలో ఎదిగారు. తమ కుటుంబంతోపాటు మరికొందరికి సహాయం చేయగలిగిన స్థాయికి చేరుకున్నారు. వారిలో కొందరికి ఓ..ఆలోచన వచ్చింది... తమను దీవించి పంపిన తమ జన్మభూమి సూదనపల్లి ఊరి బాగుకోసం ఏదైన తమ శక్తిమేరకు చేస్తే బాగుంటుందనే ఆ..ఆలోచన అనేకమందిని ఐక్యం చేసింది. **సూదనపల్లి ఐక్యతే శక్తి... ఆవిర్భావం...!!** మంచి ఆలోచన కార్యరూపం దాల్చింది. ఒక్కక్కరిగా ఉంటే చేసే సహాయం శక్తి కి మించిన భారం అవుతుంది.., ఐక్యంగా కలిసి అడుగుముందుకు వేస్తే ఖచ్చితంగా విజయం మనదవుతుంది. అనే ఆలోచనతో సూదనపల్లి ఐక్యతే శక్తి అనే పేరుతో ఓ..సమూహం ఏర్పడింది. గ్రామానికి సేవచేయడం అనే ఆలోచనను తమకు బతుకుపాటాలు నేర్పిన సూదనపల్లి బడి నుండి ప్రారంబించారు.ప్రముఖ టివి సీరియల్ ల దర్శకుడు, ఇదే గ్రామానికి చెందిన నీలం రాజు ఆద్వర్యంలో సభ్యులంతా హైదరాబాద్ నుంచి తమ గ్రామానికి వచ్చి సూదనపల్లి ఎంపీ, యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 100మంది విద్యార్థులకు టై, బెల్ట్, బూట్లను బుధవారం పంపిణీ చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ ఆదర్శనీయమైన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సూదనపల్లి ఐక్యతే శక్తి సభ్యులను, వారి గొప్ప ఆలోచనను, ఆచరణలో చూపిన తీరును అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలకు బూట్లు, ,టై, బెల్ట్ లు పంపిణీ చేసి చదువులోనే విజయం ఉందని, చక్కగా చదువుకోండని ప్రోత్సహించారన్నారు. భవిష్యత్ లోనూ బడి ని బాగు చేసే కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఎక్కడెక్కడో స్థిరపడిన యువత తమ గ్రామాలలోనూ ఇదే స్ఫూర్తితో తమ..తమ గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సూదనపల్లి ఐక్యతే శక్తి అధ్యక్షులు, ప్రముఖ దర్శకుడు నీలం రాజు మాట్లాడుతూ.. గ్రామస్తులు అందరూ సహకరిస్తే ఊరి బాగు కోసం మరిన్ని కార్యక్రమాలను చేపడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సూధనపల్లి ఐక్యతే శక్తి బాద్యులు నీలం రాజు, చిన్నబోయిన లక్ష్మణ్, నీలం ఉపేందర్, అక్కినపల్లి మధుసూదన్, మద్దెల రాంప్రసాద్, అక్కినపల్లి మహేష్, ఆవుల వెంకన్న, దిడ్డి లక్ష్మణ్, కుర్ర వీరన్న, బొడ్డు అశోక్, మలిశెట్టి వేణు, పాఠశాల ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్, ఎండి అంజాద్ పాషా, జి బాలరాజు, బి సరోజ, వి శుభ, కే సారంగం, ప్రగతి, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఏం ఘనకార్యం సాధించారని రైతు సంబరాలు చేసుకుంటున్నారు

**జగిత్యాల జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆ ర్ఎస్ పార్టీ కార్యాలయంలో పా త్రికేయుల సమావేశంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్. ఈ సంధర్భంగా ఎమ్మె ల్యే సంజయ్ మాట్లాడుతూ ఏం ఘ నకార్యం సాధించారని రైతు సంబ రాలు చేసుకుంటున్నారని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ప్రశ్నించారు.రెండుసార్లు రైతు భరో సా ఎగబెట్టినందుకా,ఎకరాకు 750 0 ఇస్తామని చెప్పి 6000కు కుదిం చినందుక,సగం మందికి రుణమా ఫీ ఎగ్గొట్టినందుకాఎందుకు మీ రై తు భరోసా సంబరాలని ప్రశ్నించా రు.కాంగ్రెస్ అంటేనే రైతు దగా స ర్కారని. 2023 యాసంగి పంట రైతు భరోసా ఏదని మండిపడ్డరు 2024 వానాకాలం పంట సగం మందికే రైతు భరోసా ఇచ్చారు. మి గతా రైతుల పరిస్థితి ఏంటీ 420 హామీలను పక్కకు పెట్టి అమలు చేస్తున్న హామీలు కూడా కోతలు పె డుతున్నారనిరాష్ట్రంలో కోతల స ర్కార్ పాలన నడుస్తుందనికరెంటు కోతలు అధ్వాన్నంగా ఉంటున్నా యని అన్నారు.తెలంగాణ లో మ ళ్లీ మోటార్లు కాలే పరిస్థితికి వచ్చిం దనినాలుగుసార్లు ఇవ్వాల్సిన రై తు భరోసాలు రెండుసార్లు ఎగ్గొట్టిం దే కాక ఇచ్చిన రెండుసార్లు కూడా అరకొర మంది రైతులకు మాత్రమే ఇచ్చారనిఅది కూడా ఒక విడత 5000 మాత్రమే ఇచ్చారనిమరో వి డత 7500 ఎకరాకు ఇవ్వాల్సింది 6000 మాత్రమే ఇస్తున్నారని ఇంతకు మించిన దౌర్భాగ్యం రై తాంగానికి ఉంటుందా అని ము క్కు భూమికి రాసి మంత్రులంతా రైతులకు క్షమాపణ చెప్పాలని తెలి పారు.100కు 100 శాతం రైతు భ రోసా ఇచ్చిన తరువాత వేడుకలు చేసుకోండి సంబరాలు చేసుకోండి మేము ఏం అనమని తెలిపారు. కానీ సగం మందికి ఇచ్చి మిగతా సగం మందికి ఎగ్గొట్టి సంబరాలు చే సి ప్రజలను మభ్యపెడితే సహించ మని తెలిపారు.ఊరుకోం నిలదీ స్తాం అడుగడుగునా అడ్డుకుంటా మని తెలిపారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత,కోరుట్ల మండల బీ ఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజే ష్,ఇబ్రహీంపట్నం మండల బీఆ ర్ఎస్ అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి,మెట్ పల్లి మాజీ ఎంపీపీ సా యి రెడ్డి బీఆర్ఎస్ నాయకులు త దితరులు పాల్గొన్నారు







# అర్జీకేలో నాణ్యత లేని కమ్యూనిటీ హాల్ నిర్మాణం

**- పోతరాజు రాములు అర్జీకే కాలనీ మాజీ అధ్యక్షులు**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జూన్ 25,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని రాజీవ్ గృహ కల్ప కాలనీ లో మున్సిపల్ సాధారణ నిధులు 75లక్షల తో నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుచున్నది నిర్మాణ పనుల్లో నాణ్యత లోపుస్తున్నది కమ్యూనిటీ హాలు పూనాధులు పిల్లర్లకు సరిపడా నీరు తడపడం లేదు అధికారుల పర్యవేక్షణ లేదు ఈ నిర్మాణానికి తగిన వాచిమెన్ లేడు కాంట్రాక్టర్ ఇస్తాను సారం కమ్యూనిటీ హాల్ పనులు నడుస్తుంది అధికారులు ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పరిశీలించి కాంట్రాక్టర్ పైన చర్య తీసుకోవాలని రాజీవ్ గృహ కాలనీ మాజీ అధ్యక్షులు పోతరాజు రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలోని పలు ప్రాంతాలు ఎడారిగా మారుతున్నాయి: గంగుల కమలాకర్



**కరీంనగర్ టౌన్ జూన్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరంతో సస్యశ్యామలమైన తెలంగాణలోని పలు ప్రాంతాలు ఇప్పుడు ఎడారిగా మారుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ నేత, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మండిపడ్డారు. కరీంనగర్ పట్టణానికి 4 రోజులకు ఒకసారి నీరు ఇస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏపీకి నీళ్లు పంపుతున్నారని, తెలంగాణను ఎండపెడుతున్నారనీ. తుమ్మిడిహట్టి నుంచి గ్రావిటీ ద్వారా నీరు ఇస్తామన్నారు.. ఎంతవరకు వచ్చింది? బడే భాయ్ దగ్గరకు వెళ్లి రేవంత్ తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టుకు అనుమతి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**- అందజేసిన మునిపల్లి మండల తాజా మాజీ జెడ్పీటిసి పైతర మీనాక్షి సాయికుమార్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** మునిపల్లి మండలంలోని గోపులారం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మునిపల్లి మండల తాజా మాజీ జెడ్పీటిసి పైతరమీనాక్షి సాయికుమార్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమెదక్ స్థానిక సంస్థల MLC యాదవ రెడ్డి సహకారంతో గత సంవత్సరం నుండి సుమారు మండలంలో 50 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని వారన్నారు.సీఎంఆర్ఎఫ్ సహాయ నిధిని ప్రజలు వినియోగించు కోవాలని వారు ఉన్నారు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పైతర సాయికుమార్ గోపులారం మాజీ సర్పంచులు భాగయ్య ,దండు బక్కన్న, గార్లపల్లి శంకరయ్య, గోపులారం తాటిపల్లి,రైతుబంధు మాజీ అధ్యక్షులు నేతి అంజన్న,తాటిపల్లి అంజన్న, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నూనె శ్రీనివాస్,ప్రశాంత్ ,రవి ,బలరాజ్ ,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు

# ఆర్జీవన్ అధికార ప్రతినిధికి ఘన సన్మానం

**గోదావరిఖని: జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్జి1 ఏరియా అధికార ప్రతినిధిగా పదవి బాధ్యతలు చేపట్టిన పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ని బుధవారం సేవా సమితి సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సేవా సభ్యులు మాట్లాడుతూ, సింగరేణి లోనే కీలకమైన రామగుండం ఏరియా-1 అధికార ప్రతినిధిగా భాద్యతలు చేపట్టటం గొప్ప అవకాశం అని అన్నారు. సేవా సభ్యులు రమాదేవి, సత్యావతి, పద్మ, రేష్మ, శ్రీదేవి, స్రవంతి, శారద, లత, వనిత, కో ఆర్డినేటర్ మేడి తిరుపతి తదితరులు పాల్గోన్నారు.

# అందోల్‌లో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**● దమ్ముంటే ఆపుకోండి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దామోదర్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరారు. ప్రశాంత్ పాటిల్ కు ఖండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. జిల్లా సీనియర్ నాయకుడు జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ తో పాటు పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు మాజీ ఎం పి టి సి లు సీనీయర్ నాయకులు పాల్గొన్నారుఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు రేవంత్ రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైంది. మళ్ళీ కెసిఆర్ రావాలి మార్పు కావాలి అంటున్నారు.మల్ల పదేండ్ల దాకా కాంగ్రెస్ పార్టీ విత్తనం కూడా పుట్టకుంట చేసిందు రేవంత్ రెడ్డి. అబద్ధాల్లో సీఎం రేవంత్ రెడ్డికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నాడు.కాంగ్రెస్ 18 నెలల్లో చేసింది ఏమీ లేదు. కేసీఆర్ కిట్టు బందు, బతుకమ్మ చీరలు బందు, గ్రామపంచాయతీలో టాక్టర్లకు డిజిల్కు డబ్బులు లేక బందు పెట్టిర్రు. మాటలు ఎక్కువ చేతలు తక్కువ. పోయిన వానకాలం రైతుబంధు ఎగ్గొట్టిందు, పోయిన యాసంగి రైతుబంధు ఎగ్గొట్టిందు రేవంత్ రెడ్డి. ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలి రేవంత్ రెడ్డి. 15000 రైతుబంధు ఇస్తానని 12,000 ఇచ్చినందుకు క్షమాపణ అడుగు.రైతుబంధు సృష్టికర్త కేసీఆర్. దేశానికి రైతుబంధును పరిచయం చేసింది కేసీఆర్. 11 సార్లకు మొత్తం 80 వేల కోట్ల రూపాయలు రైతుబంధు కింద రైతులకు అందించారు కేసీఆర్. 12 వేల రూపాయలు ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది. పోయిన వానకాలం, యాసంగి రైతుబంధు వేయకుండా. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదాం అంటున్నాడు ఎక్కడికి రమ్మంటావో చెప్పు నేను సిద్ధం. కాంగ్రెస్ ఓట్లకు ఓట్లకు రైతుబంధు ఇస్తే, నాట్లకు నాట్లకు మధ్యలో రైతుబంధు వేసింది కేసీఆర్. కేసీఆర్ రైతుబంధు ప్రారంభించిన నాడు ఓట్లు ఉండేనా. కేసీఆర్ గెలిచిన తర్వాత రైతులకు ఏం చేస్తే బాగుంటుందని ఆలోచించి రైతుబంధు పథకం తెచ్చారు గాని ఓట్ల కోసం చేయలేదు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇస్తానని చెప్పి ఎగబెట్టింది నువ్వు. కేసీఆర్ 2018లో గెలిచిన తర్వాత లక్ష రూపాయలు కల్యాణ లక్ష్మి ఇచ్చాడు. మహేష్ కుమార్ గౌడ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు. ఇది మీకు మాకు ఉన్న తేడా. జూట 1 రేవంత్ రెడ్డి జూట 2 మహేష్ కుమార్ గౌడ్.కేసీఆర్ కిట్టు లేదు, సూది లేదు, మందు లేదు. కాలేజీలో విద్యార్థులకు 20 నెలల నుండి ఫీజు రీయింబర్స్ మెంటు లేదు. మీ చిల్లర ఉపన్యాసాలు ప్రజలు నమ్మరు.లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదు ఓడిపోతామని భయంతోనే కదా మహేష్ కుమార్ గౌడ్. బనకచర్ల గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడి నైతిక హక్కు లేదు. కాంగ్రెస్ పార్టీ 18 నెలల పాలనలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేశారా ఒక్కెకరాకు నీళ్లు ఇచ్చారా?కేసీఆర్ ఎన్నో ప్రాజెక్టులు పూర్తి చేశారు. ఎన్నో పెండింగ్ ప్రాజెక్ట్ లను నిర్మించారు.రైతులకు అండగా నిలిచిన పార్టీ, రైతుల పార్టీ, బీఆర్ఎస్ పార్టీ. అన్ని పంటలకు బోనస్ అన్నావ్ ఎగ్గొట్టావ్.. రుణమాఫీ ఏ ఊర్లో పూర్తిగా జరిగిందో చెప్పు. 50% రుణమాఫీ కూడా పూర్తి చేయలేదు. కేసీఆర్ ఉన్నప్పుడు ఏ రోజు ఎరువుల కొరత రాలేదు. ఇప్పుడు మీ పాలనలో జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి దొరకని పరిస్థితి చేశారు. కనీసం రైతులకు విత్తనాలు సరఫరా చేయడం చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఏ టీవీలో కూర్చుందామో చెప్పు. ఎక్కడ మాట్లాడు తామో చెప్పు. నేను సిద్ధం. నువ్వు వస్తావా పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్.అసెంబ్లీ పెట్ట చేతగాక పారిపోతున్నారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తుందని భయంతో పారిపోతున్నారు.40 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించండి దమ్ముంటే. మీకు మా బీఆర్ఎస్ కార్యకర్త సరిపోతాడు సమాధానం చెప్పడానికి. కచ్చితంగా మళ్ళీ ఎన్నికల్లో గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమే.రేవంత్ రెడ్డి పూర్తి అయిదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. 20 ఏళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ రాదు.కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటా. మళ్లీ సర్పంచ్, మండల, జిల్లా పరిషత్తులు గెలవాలి.అందరం కలసి ఐక్యత తో ముందుకు పోదాం.

# జయన్న ఫౌండేషన్ దాతృత్వం..

**- నిరుపేద కుటుంబానికి జైపాల్ రెడ్డి అండ..**




**హుజురాబాద్, జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**హుజురాబాద్ మండలం, కనకలగిద్ద గ్రామానికి చెందిన నిరుపేద తాపీ మేస్త్రీ, సగర ఉప్పర కులస్తుడు కురిమిండ్ల నారాయణ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబం దిక్కులేనిదైంది. ఈ విషయం తెలుసుకున్న జయన్న ఫౌండేషన్ ఛైర్మన్ జైపాల్ రెడ్డి తక్షణమే స్పందించారు.మానవతా దృక్పథంతో నారాయణ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్న జైపాల్ రెడ్డి, వారికి 50 కిలోల బియ్యంతో పాటు 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుల సంఘం పెద్దలు కొల్లూరి బుచ్చయ్య, కానిగంటి శ్రీనివాస్, కురుమిళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు. జయన్న ఫౌండేషన్ అందించిన ఈ సహాయం పట్ల గ్రామస్తులు మరియు మృతుడి కుటుంబ సభ్యులు ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. జైపాల్ రెడ్డి దాతృత్వాన్ని పలువురు ప్రశంసించారు.

# రైతు భరోసా... కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి: వేముల పుష్పలత..



**హుజురాబాద్, జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ పార్టీ మరోసారి రైతుల పక్షపాతి అని రుజువు చేసుకుందని, రైతు భరోసా పథకం రైతుల పాలిట పండుగైందని హుజూరాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత అన్నారు. గతంలో "వరి వేస్తే ఉరి" అనే పరిస్థితి ఉండేదని, కానీ నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ "వ్యవసాయం దండగ కాదు పండగ" అని నిరూపించిందని ఆమె పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు సంవత్సరానికి ఎకరానికి 12,000 చొప్పున రైతు భరోసా పథకం కింద అన్ని వ్యవసాయ భూములకు అందజేస్తున్నారని పుష్పలత తెలిపారు. ఈ పథకంలో భాగంగా తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, ఇది రైతుల కళ్లల్లో ఆనందం నింపి పండుగ వాతావరణాన్ని సృష్టించిందని ఆమె అన్నారు. ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆమె వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పుష్పలత చెప్పారు. గతంలో ఎన్నడూ రైతు భరోసా వేసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. ఇటువంటి పండుగ వాతావరణాన్ని ఏర్పర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణకు, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్‌కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# పచ్చటి గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చే నిర్ణయంపై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి

**● మున్సిపల్ పేరుతో గ్రామీణ ప్రాంత ప్రజలను ఇబ్బంది పాలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమా..? ● తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్ ● రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంలో పలు మండలాలను మున్సిపాలిటీ పేరిట రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు కష్టాలు తెచ్చిపెట్టే పరిస్థితి నెలకొందని పచ్చటి గ్రామాలను మున్సిపాలీటీలుగా మార్చే నిర్ణయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని పత్రికా ద్వారా డిమాండ్ చేయడం జరిగింది, పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాలను మున్సిపాలిటీలుగా మారుస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం సరికాదని ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటే బావుండేదని దళితరత్న ఏర్పుల శ్రీనివాస్ అభిప్రాయపడటం జరిగింది, గ్రామాలల్లో చిన్న సన్నకారు రైతులు రైతు కూలీల వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారని గ్రామ పంచాయతీ హెూదాను కొల్పోతే గ్రామీణ ఉపాధి హామీ పథకాలు వర్తించవని గ్రామ కంఠం భూములలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్న వ్యవసాయ రుణాల విషయంలో వెసులుబాట్లు కోల్పోయే ప్రమాదం ఉందని, నేటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలు అనేక సంవత్సరాలుగా చెమటోడ్చి కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకుని గుట్టలు తవ్వి భూములు చదును చేసుకుని, నేటికీ ఉండడానికి గూడు లేక అనేక సంవత్సరాలుగా రెక్కల గల కష్టం చేసుకుంటూ ప్రభుత్వాల ద్వారా కాస్టులో ఉన్న భూములలో, ఉన్నదాంట్లో సగం అసైన్ ల్యాండ్ కు పట్టాలిస్తూ సన్న చిన్న కారు రైతులుగా గుర్తించి పొజిషన్ ఇవ్వడం జరిగింది, ప్రభుత్వ యంత్రాంగం ప్రజా ప్రతినిధులు పేదల సంక్షేమాన్ని మరిచి చేతులు దులుపుకొని నేటికీ మిగతా భూములకు పట్టాలు ఇవ్వకుండా, ఆరుకాలం కష్టపడుతూ కుటుంబాలకు జీవనాధారం భూమి అని భూమిని సంరక్షించుకుంటే నేడు నాటినేటి రాష్ట్ర ప్రభుత్వాలు పేదోడి నోట్ల మట్టి కొట్టే విధంగా పరిశ్రమల పేరుతో అసలు భూముల గుంజుకోడానికి ప్రయత్నం చేస్తూ పేదోని కొట్టి పెద్దోడిని జేబు నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు ఎమ్మెల్యేలు ప్రభుత్వ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని, మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు అసైన్డ్ భూముల ను కొనుగోలు చేస్తూ కబ్జాలకు పాల్పడుతూ పేదోళ్ల ఉసురుతీస్తూ నిబంధనలకు విరుద్ధంగా రికార్డులు మారుతున్నప్పటికీ తరచూ పలు కథనాలు ప్రత్యక్షంగా పరోక్షంగా పత్రికలలో చానల్లో దర్శనమిస్తున్నప్పటికీ పెద్దోళ్ల మీద చర్యలు లేవు, మరి పేదోడి పైనే ప్రభుత్వ ఆంక్షల? మరి జిహెచ్ఎంసి పేరిట గ్రామీణ ప్రాంత ప్రజల పై నిర్మాణాల విషయంపై ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ నేడు మున్సిపాలిటీగా ప్రకటించి పేదోడిని వాడు మెంబర్గా సర్పంచిగా ఎంపీపీగా జడ్పిటిసిగా స్వచ్ఛందంగా పేదవాడు పోటీచేసి పరిపాలనలో మార్పును సాధించి ప్రజా సంక్షేమం కోసం పనిచేయుటకు వీలు లేకుండా భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును ఉపయోగించుకొని పేదవాడిని పరిపాలన చేపట్టుటకు ఆర్థిక సామాజిక పరిస్థితి సహకరించకుండా కుట్రపూరితంగా ప్రభుత్వాలలో భాగమేనని దళిత బహుజన సంఘాల నాయకులు ఆవేదన చెందుతున్నారని, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ అభిప్రాయం వ్యక్తం చేస్తుందని అన్నారు ,మున్సిపాలిటీగా పలు మండలాలను మార్చి పలు రకాలుగా అసమానతలు నెలకొనే విధంగా ఉన్నందుకు ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రజల అభిప్రాయలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగాలని దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మున్సిపాలిటీ ఏర్పాటు నిర్ణయాలను పునర్ పరిశీలన చేసి గ్రామీణ ప్రాంతాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

**- ఒక మార్పు అభివృద్ధికి మలుపు:మున్సిపల్ కమిషనర్**

**కోరుట్ల జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ట్రేడ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న షాపును పరిశీలించారు.కమిషనర్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ లే కుండా వ్యాపారం చేస్తు న్న షాప్ యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీ సుకొని వ్యాపారం చేసుకోవాలని ట్రేడ్ లై సెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చ ర్యలు తీసుకుంటామని తెలిపినారు. కొందరు వ్యాపారులు ఇండ్లలో ట్రేడ్ లై సెన్స్ లేకుండా షాపులు నడపడం చట్ట రీత్యా నేరమని అలాంటి వారిని గుర్తించి నోటీస్ ఇవ్వడం జరిగిందని అటువంటి ఇళ్ళను కమర్షియల్ గా మార్చడం జరు గుతుందన్నారు.వారు ట్రేడ్ లైసెన్స్ పొంది వ్యాపారాలు చేసుకోవాలని ఆదేశిం చినారు. సానిటరీ ఇ న్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజ నీర్ విష్ణు,ముజీబ్ ,నరేష్ ,అశోక్, పున్నం నాయక్, నర సయ్య,మహిపాల్, ప్ర శాంత్ పాల్గొన్నారు



# శ్రీ చైతన్య పాఠశాలపై టీవీ వైఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రే శ్రీధర్ రెడ్డి ఆగ్రహం

**● తప్పుడు పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపణ**




**హుజురాబాద్, జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**హుజరాబాద్‌లో శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం తప్పుడు పేరుతో ఐదు సంవత్సరాలుగా కార్య కలాపాలు నిర్వహిస్తూ తల్లిదండ్రులను, పేద విద్యార్థులను మోసం చేస్తోందని టీవీ వైఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రే శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీ కాకతీయ పాఠశాల ప్రాంగణంలో శ్రీ చైతన్య కరికులం పేరుతో తరగతులు నిర్వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఈ అక్రమాలపై ఎన్నిసార్లు మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని శ్రీధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పాఠశాల పుస్తకాలు, ఇతర సామాగ్రిని తమ ఉపాధ్యాయుల ద్వారానే విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఈ విషయమై హుజరాబాద్ ఎంఈఓను ఫోన్‌లో సంప్రదించగా, హుజరాబాద్‌లో శ్రీ చైతన్య పాఠశాల లేదని ఆయన స్పష్టం చేశారని శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఇదే విషయాన్ని విద్యాశాఖ అధికారి పత్రికా ముఖంగా తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.


# మందమర్రిలో 14 మంది డిపెండెంట్లకు కార్మికులకు నియామక పత్రాల పంపిణీ



**మందమర్రి జూన్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఈరోజు మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి, 14 మంది బొగ్గుగని కార్మికుల డిపెండెంట్లకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జీఎం దేవేందర్, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.బొగ్గుగని కార్మికులంటే మా కాకా డా. వెంకటస్వామి అమితమైన ప్రేమ ఉండేది. ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా ఉన్న సమయంలో, నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థ మూసివేయకుండా అప్పటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు తో చర్చించి, ఎన్టీపీసీ నుంచి రూ.400 కోట్లు రుణం ఇప్పించి సంస్థను ఆదుకున్నారు. లక్షలాది కార్మిక కుటుంబాలకు బాసటగా నిలిచారు.ఈరోజు సింగరేణి సంస్థ లాభాల బాటలోకి రావడానికి, కార్మికుల క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం ప్రధాన కారణం. తెలంగాణలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకోవడం మనందరి బాధ్యత.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, సంస్థ అభివృద్ధికి తగిన ప్రయత్నం జరగలేదు. కేవలం నిధుల వాడకానికే పరిమితమైంది. ఇకపై కొత్త గనులు, కొత్త ఉద్యోగ అవకాశాలు తీసుకురావడంపై దృష్టి పెడతాం. కేంద్ర ప్రభుత్వం చేపట్టే టెండర్లలో సింగరేణి సంస్థ నేరుగా పాల్గొనగలిగే విధంగా చర్యలు తీసుకుంటాం.ఈ కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న కుటుంబాలు మంత్రి కీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగావకాశం వారి జీవితాలకు మేలు చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# అప్రకటిత ఎమర్జెన్సీలో మన ప్రజాస్వామ్యం!

ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జీన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతాయి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జిఎస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్థాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించి పోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. కేవలం తన పదవిని కాపాడు కునేందుకు ఇందిర ఎమర్జెన్సీ అస్త్రాన్ని ఉపయోగించింది. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటీర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని విధించారు. తనను వ్యతిరేకించిన నేతలను జైళ్లల్లో తోసారు. అడగడానికి వీలు లేకుండా చేశారు. ఇదంతా కేవలం పదవిని కాపాడుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందిర తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించి జనతా పార్టీకి అంకురార్పణ చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి మహామహులంతా ఒక్కటిగా చేరి జనతా పార్టీగా అధికారం చేపట్టారు. మంచి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. ప్రధాని పదవికి పోటీపడిన వారంతా జనతాపార్టీని విచ్ఛిన్నం చేశారు. ఇలా జనతా సమయంలోనూ, తరవాత ఎన్టీఆర్ హయాంలోనూ ఇలాగే జరిరగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి,దానిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించినా, అదికూడా ఎక్కువ కాలం నిలవలేదు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజలు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుపడుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలుస్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటీష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు. వీరంతా నిరంకుశంగానే దోచుకున్నారు. ఆ తరవాత స్వాతంత్రం ఉద్యమం జరిగి, దేశం ముక్కలుగా విభజించబడిన తరవాత దోపిడీ కొత్త రూపంలో ప్రవేశించింది. ఆనాడు రాజులు రాజ్యమేలితే ఇప్పుడు కుటుంబాలు రాజ్యమేలుతున్నాయి. నెహ్రూ వారసత్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ నేతలు నిత్యం స్మరిస్తూనే ఉంటారు. వందలాది ప్రతిపక్ష నేతలను, వేలమంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు ఎమర్జెన్సీ పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్ర తకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. ఎమర్జెన్సీ ప్రకటించి ఇవన్నీ చేసిన ఇందిరనే మళ్లీ ప్రజలు ఎన్నుకున్నారు. ఆమె తనయుడినే మళ్లీ ప్రధానిగా ఎన్నుకున్నారు. ఇప్పుడు ఆయన తనయుడు రాహుల్ ప్రధాని కావాలంటూ కోసం శపథం తీసుకున్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా చేస్తున్న పాలన కారణంగా ప్రజలు చైతన్యం కావడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల్లో ప్రజలు ఓడిపోతున్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో నిరంకుశ నేతలు రాజ్యమేలుతున్నారు. యాభై సంవత్సరాల క్రితం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించిన అత్యయిక స్థితి నేటి తరానికి చరిత్ర. దీనిగురించి తెలుసుకోవాల్సిందే. నేడు జరుగుతున్న పాలనా తీరును కూడా చర్చించాలి. నిజానికి ఆనాడు జనతా పార్టీ విజయం అత్యయిక స్థితికి ముగింపు పలికింది. ప్రజాస్వామ్య విలువలు గెలిచాయి. ఆ చీకటి కాలం నుంచి మనం నేర్చుకున్న పాఠాలను భారతదేశ ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఇది రాజకీయ నాయకుల వల్ల కాదని తేలిపోయింది. ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడ టానికి, పౌర స్వేచ్ఛను రక్షించడానికి, అధికార సమతౌల్యం ఉండేలా పటిష్ఠమైన వ్యవస్థ మనగలగడానికి ప్రజలు గట్టిగా నిలబడాలి. అప్పుడే మనమంతా స్వేచ్ఛగా బతకగలం. పాలకులు కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయగలరు. ఎమర్జీన్సీని వ్యతిరేకిస్తూనే, రాజకీయ నేతల అప్రకటిత ఎమెర్జెన్సీ కార్యక్రమాలను నిదీయాలి. అప్పుడే దేశానికి మంచిరోజులు వస్తాయని గుర్తించాలి.



# ఇరాన్ న్యూక్లియర్ వ్యవస్థను దెబ్బతీసాం



- కావాలనే కొందరు దీనిని తక్కువ చేసే యత్నం
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్,జూన్25:** ఇరాన్‌పై జరిగిన అమెరికా వైమానిక దాడులు ఆ దేశ న్యూక్లియర్ సౌకర్యాలను పూర్తిగా ధ్వంసం చేశాయని డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. కానీ పలు మీడియా నివేదికల నేపథ్యంలో ఇరాన్.. న్యూక్లియర్ కార్యక్రమాన్ని కొన్ని నెలలు మాత్రమే వాయిదా వేశాయని చెబుతున్నాయి. ఈ నివేదికలను ట్రంప్ నకిలీ వార్తలని తోసిపుచ్చారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఎ÷-లాట్‌ఫామ్‌లో ఒక పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. ఈ వార్తలు ప్రచురించే సీఎన్ఎన్, న్యూయార్క్ టైమ్స్‌లు కలిసి ఈ చారిత్రక విజయవంతమైన సైనిక దాడిని చిన్నబుచ్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇరాన్‌లోని న్యూక్లియర్ సౌకర్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ మీడియా సంస్థలు ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాయని ట్రంప్ తెలిపారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా ఈ నివేదికలను పూర్తిగా తప్పు అని తిరస్కరించారు. ఈ నివేదికలు ట్రంప్‌ను అవమానించేందుకు చేసిన ప్రయత్నమని ఆమె అన్నారు. 14 లక్షల కిలోల బాంబులను ఖచ్చితంగా లక్ష్యంపై వేస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని అన్నారు. డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఆఎం) నివేదిక ప్రకారం, జూన్ 22న అమెరికా ఇరాన్‌లోని మూడు న్యూక్లియర్ కేంద్రాలైన ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై దాడులు జరిపింది. అయితే ఈ దాడుల్లో ఇరాన్ న్యూక్లియర్ ప్రధాన భాగాలను ధ్వంసం కాలేదని , కేవలం కొన్ని నెలల తర్వాత వాయిదా వేశారని ఈ నివేదిక చెబుతోంది. ఈ సౌకర్యాలకు నష్టం జరిగినప్పటికీ, ఇరాన్ న్యూక్లియర్ మౌలిక సౌకర్యాలు చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని తెలుస్తోంది. ఈ షయంపై సమాచారం ఇచ్చిన ఇద్దరు వ్యక్తులు, గుర్తింపు వెల్లడించకుండా, ఈ దాడులు ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ సౌకర్యాలకు నష్టం కలిగించినప్పటికీ, వాటిని పూర్తిగా ధ్వంసం చేయలేకపోయాయని చెప్పారు. ఇరాన్‌లోని అత్యంత సుసంపన్నమైన యురేనియం కొన్ని స్థలాల నుంచి దాడులకు ముందే తరలించబడి సురక్షితంగా ఉందని, సెంట్రిఫ్యూజ్‌లు కూడా చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని వారు తెలిపారు. ఫోర్డోలోని లోతైన భూగర్భ యురేనియం శుద్ధి కర్మాగారం వద్ద ప్రవేశ ద్వారం కూలిపోయింది. మౌలిక సౌకర్యాలకు నష్టం జరిగింది. అయితే, భూగర్భంలోని ప్రధాన నిర్మాణాలు ధ్వంసం కాలేదని ఒక వ్యక్తి తెలిపారు. గతంలో జరిగిన అంచనాలు కూడా ఈ ఫలితాన్ని హెచ్చరించాయని ఆ వ్యక్తి చెప్పారు. ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడులు పూర్తి విజయవంతమయ్యాయని చెప్పినప్పటికీ, డిఐఏ నివేదిక వారి వాదనలను ఖండిస్తోంది. ఈ దాడులు ఇరాన్ న్యూక్లియర్ కార్యక్రమాన్ని గణనీయంగా దెబ్బతీసినప్పటికీ, దానిని పూర్తిగా నాశనం చేయలేకపోయాయని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇది అమెరికా, ఇజ్రాయెల్ నాయకుల వాదనలకు విరుద్ధంగా ఉంది. ఈ వివాదం ప్రస్తుతం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

# దేశచరిత్రలో చీకటి అధ్యాయం





ఒక పోలీస్ అధికారి ఎవరినైనా అన్యాయంగా కాల్చి చంపినా హతుడి తాలూకు బంధువులు కోర్టును సైతం ఆశ్రయించడానికి వీలులేని పరిస్థితులు ఏ ఆటవిక రాజ్యంలోనో తప్ప ఈ ఆధునిక ప్రపంచంలో ఉండవని భావించడం కద్దు. కానీ, అలాంటి పరిస్థితులు స్వతంత్ర భారతావనిలో ఒక దశలో తాండవించాయని, ప్రజల ప్రాథమిక హక్కులను సైతం కాలరాచి, నియంతృత్వం రాజ్యమేలిందని చెబితే చరిత్ర తెలియనివారికి విడ్డూరంగా ఉండవచ్చు. కానీ, అది చేదునిజం. నేటికి సరిగ్గా 50 ఏళ్ల క్రితం అమలులోకి వచ్చి, 21 నెలలపాటు నిరవధికంగా కొనసాగిన అత్యయిక పరిస్థితి (ఎమర్జెన్సీ)లో చోటుచేసుకున్న పరిణామాల గురించి తెలుసుకుంటే, ఇది మహాత్ముడు నడయాడిన నేలేనా ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా ఉన్న భారతావనిలో ఇంతటి దౌర్జన్యకర పరిస్థితులు తాండవించాయా అని ముక్కున వేలేసుకోకమానరు. భారతదేశ చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా, ప్రపంచ దేశాలలో మన ప్రతిష్ఠ మంటగలిసిన సంఘటనగా ఎమర్జెన్సీ నిలిచిపోయిందనడానికి ఏమాత్రం సందేహించనక్కరలేదు. ఎమర్జెన్సీ విధించడానికి దేశంలో అసాధారణ పరిస్థితులు నెలకొని ఉండాలి. అంటే.. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందని భావించిన పక్షంలోనో, అంతర్గతంగా అల్లర్లు చెలరేగి, అవి దేశ భద్రతకు ముప్పుగా పరిణమిస్తాయని భావించిన పక్షంలోనో 352వ అధికరణం కింద అత్యయిక పరిస్థితిని విధించే అవకాశాన్ని రాజ్యాంగం కల్పిస్తోంది. కానీ ఇలాంటి అసాధారణ పరిస్థితులు ఏమీ లేకపోయినా, రాయ్‌బరేలీ నుంచి తన ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ప్రకటించడాన్ని సహించలేని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో అంతర్గతంగా అల్లర్లు చెలరేగుతున్నాయనే కుంటిసాకుతో రాష్ట్రపతి ద్వారా ఎమర్జెన్సీ విధింపజేశారు. దీంతో ప్రజల ప్రాథమిక హక్కులే కాదు, పత్రికాస్వేచ్ఛ వంటివి కూడా నిషేధానికి గురయ్యాయి.ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, ఎమర్జెన్సీపై గొంతెత్తినవారిని 'మీసా' చట్టం కింద నిర్దాక్షిణ్యంగా జైలుపాలు చేస్తూ వికృతానందం పొందింది. ఎందరో నేతలు జైలుపాలయ్యారు. వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కల్పించే హెబియస్ కార్పస్ పిటిషన్లు సైతం ఎమర్జెన్సీ సమయంలో దాఖలు చేయకూడదన్న నిర్బంధం ఉండటంతో న్యాయస్థానాలు సైతం చేష్టలుడిగి చూస్తూ మిన్నకుండిపోయాయంటే, ఎంతటి నిరంకుశ పరిస్థితులు కొనసాగాయో ఊహించుకోవచ్చు. చివరకు జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీ దేశాయ్ వంటి అనేకమంది ప్రజాస్వామికవాదుల నేతృత్వంలో ఉవ్వెత్తున ఎగసిన ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమానికి తలొగ్గి, ఇందిర 1977లో ఎన్నికలు నిర్వహించారు. సహజంగానే ప్రజల ఆగ్రహావేశాలు అప్పటి ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోయి, జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇక్కడ చెప్పుకోదగిన విశేషమేమంటే, అధికారంలో ఉన్న పాలకులు ప్రజాస్వామ్య విధానాలకు తిలోదకాలు ఇచ్చి, నియంతృత్వ విధానాలను అందిపుచ్చుకున్నా, సాధారణ ప్రజలు మాత్రం గాంధేయమార్గంలోనే తమ నిరసనలు కొనసాగించడం. ఎమర్జెన్సీని వ్యతిరేకించి, ఉవ్వెత్తున ఉద్యమాన్ని ముందుండి నడిపిన నేతలు, అందులో పాల్గొన్న ప్రజలు హింసాయుత విధానాలకు పాల్పడకుండా, లక్ష్యాన్ని సాధించడం- మహాత్ముడి అహింసా విధానానికి గల శక్తి ఏమిటో మరొకసారి నిరూపించింది.ఎమర్జెన్సీలో జరిగిన అరాచకాలపై తదనంతర కాలంలో జస్టిస్ షా కమిషన్ దర్యాప్తు జరిపి, అందజేసిన నివేదికను 1980లో తిరిగి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బుట్టదాఖలు చేయడాన్ని బట్టి ఆనాటి అరాచకాలపై అది గుణపాఠాలేమీ నేర్వలేదన్న విషయాన్ని చెప్పకనే చెబుతోంది. బహుశా, అందుకేనేమో, మరో నాలుగేళ్లకు తెలుగునాట ఎన్‌టిఆర్‌ను కుట్రపూరితంగా పదవీభ్రష్టుణ్ని చేసి, మరోసారి అప్రతిష్ఠను మూటగట్టుకుంది. రాజకీయ నేతలు పులుగడిగిన ముత్యం లా ఉండాలని భావించడం ఈ రోజుల్లో అత్యాశే అవుతుంది. కానీ అధికారం కోసం అర్రులు చాచుతూ, ప్రజాస్వామిక విలువలను తోసిరాజని, నియంతృత్వ పోకడలుపోతే ఎవరికైనా పరాభవం తప్పదని చెప్పడానికి నాటి ఎమర్జెన్సీయే ఓ ఉదాహరణ. అరాచకాలు, దమనకాండతో అధికారాన్ని గుప్పిట పట్టాలని భావించే నేతలు ఎవరికైనా ఈ అత్యయిత స్థితి ఓ గుణపాఠం కావాలి. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అణచివేసే ఏ చర్యనైనా ప్రజలు హర్షించరన్న వాస్తవాన్ని పాలకులు గ్రహించాలి. భావితరాలకు ఎమర్జెన్సీ కాలంలో చోటుచేసుకున్న పరిణామాలగురించి అవగాహన కల్పించేందుకు పాఠ్యాంశాలలో ఎమర్జెన్సీ నాటి సంఘటనలకు చోటు కల్పించాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాతిని నిరంతరం జాగృతి పరచవలసిన బాధ్యత పాలకులు, ప్రజాస్వామికవాదులపై ఉంది.



# వరుస ఆఫర్లతో మమిత ఎక్కడా తగ్గట్లేదు

ఆ హీరోయిన్ వరుస ఆఫర్లతో ఎక్కడా తగ్గట్లేదుగా సినీ ఇండస్ట్రీలో ఎవరికెప్పుడు అదృష్టం కలిసొస్తుందో ఎవరూ చెప్పలేం. అందుకే ఇండస్ట్రీలో ప్రతీ వారం స్టార్లు మారుతూ ఉంటారని. ఒక వారం ఒకరు విన్నర్ అయి స్టార్ గా నిలిస్తే, ఇంకోవారం ఇంకొకరు స్టార్ అవుతారు. ఎవరెప్పుడు, ఎలా స్టార్లుగా మారతారనేది ఎవరూ ఊహించలేం. అలా ప్రేమలు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది ఆ సినిమాలో నటించిన మమిత బైజు.ప్రేమలు సినిమా తర్వాత మమిత క్రేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఆ సినిమా కంటే ముందు మమిత మలయాళంలో పలు సినిమాలు చేసినప్పటికీ వాటన్నింటితో రాని క్రేజ్ ప్రేమలు సినిమాతో వచ్చింది. కేవలం మలయాళంలో కాకుండా ఆ సినిమా రిలీజైన ప్రతీ భాషలోనూ అమ్మడికి ఫ్యాన్స్ ఏర్పడ్డారు. అందులో రాగంగానే మమితకు ఆఫర్లు క్యూ కడుతున్నాయి.అమ్మడు కూడా క్రేజ్ ఉన్నప్పుడే వరుస పెట్టి సినిమాలు చేయాలనే ఉద్దేశంతో తనకు వచ్చిన ఆఫర్లలో ది బెస్ట్ సెలెక్ట్ చేసుకుంటూ కెరీర్లో ముందుకు దూసుకెళ్తుంది. ప్రేమలు సినిమా మమిత కెరీర్ ను ఎంతగా మార్చిందంటే ఆ సినిమా తర్వాత ఏకంగా తనకు సూర్య, విజయ్ లాంటి హీరోలతో నటించే ఛాన్సులు తెచ్చి పెట్టేంత. విజయ్ నటిస్తున్న ఆఖరి సినిమా జన నాయగన్ లో మమిత కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే.వెంకీ అట్లూరి దర్శకత్వంలో వస్తోన్న సూర్య46లో ఏకంగా సూర్య సరసన నటిస్తోంది. వీటితో పాటూ ప్రదీప్ రంగనాథన్ తో కలిసి డ్యూడ్ సినిమా చేస్తోంది. ఆల్రెడీ చేస్తున్న ఇరండు వానం రిలీజ్ కు రెడీ అయింది. ఇక రీసెంట్ గా ప్రేమలు సినిమాలో అమూల్ డెవిస్ పాత్రలో కనిపించిన సంగీత్ ప్రతాప్ తో కలిసి ఓ సినిమా చేయడానికి మమిత గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మమిత. ఈ సినిమా పూర్తి స్థాయి ప్రేమ కథా చిత్రంగా రాబోతుంది. ప్రేమలు తర్వాత మలయాళ, తమిళ సినిమాల్లో బాగా బిజీగా మారిన మమిత, సూర్య46 తర్వాత తెలుగు లో కూడా బిజీ అయ్యే అవకాశాలున్నాయి.




# హాలీవుడ్ లోకి వరలక్ష్మి

దక్షిణాది సినీ ప్రేక్షకులకు సుపరిచితురాలైన నటి వరలక్ష్మి శరత్‌కుమార్ తన కెరీర్‌లో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. సీనియర్ నటుడు శరత్‌కుమార్ కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టినప్పటికీ, తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇప్పుడు హాలీవుడ్ చిత్రంలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నారు. 'రిజానా– ఏ కేజ్డ్ బర్డ్' పేరుతో తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా వరలక్ష్మి అంతర్జాతీయ ప్రేక్షకులను పలకరించనున్నారు.

ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో వరలక్ష్మి హాలీవుడ్ లెజెండరీ నటుడు జెరెమీ ఐరన్స్‌తో కలిసి నటించనుండటం విశేషం. జెరెమీ ఐరన్స్ తన అద్భుతమైన నటనకు గాను పలు అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. ఈ సినిమాలో విధుషికా రెడ్డి కూడా ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. శ్రీలంకకు చెందిన ప్రముఖ దర్శకుడు చంద్రన్ రత్నం ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా కథ రూపుదిద్దుకుంటున్నట్లు సమాచారం.'రిజానా– ఏ కేజ్డ్ బర్డ్' సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శ్రీలంకలోని అందమైన లొకేషన్లలో జరుగుతోంది. సుమతి స్టూడియోస్ బ్యానర్‌పై ప్రవీణ్, విధుషికా రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు, సినీ ప్రముఖులు వరలక్ష్మికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.


# తొలి భారతీయ సెలబ్రిటీగా..

## అరుదైన ఫీట్ సాధించిన రాజమౌళి..



స్టార్ డైరక్టర్ రాజమౌళిగురించి కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. బాహుబలి సినిమాతో దేశవ్యాప్తంగా పాపులారిటీ తెచ్చుకున్న జక్కన్న.. 'ఆర్ఆర్ఆర్'తో గ్లోబల్ సెలబ్రిటీ అయిపోయారు. ఈ చిత్రాల్లో నటించిన ప్రభాస్(బాహుబలి), ఎన్టిఆర్, రామ్‌చరణ్(ఆర్ఆర్ఆర్) లను పాన్ ఇండియా స్టార్స్‌ని చేశారు రాజమౌళి. ప్రస్తుతం ఆయన మహేశ్ బాబుతో సినిమా తీస్తున్నారు. అయితే తాజాగా ఆయన ఓ అరుదైన్ ఫీట్‌ని సాధించారు. ఆర్ఆర్ఆర్ సినిమాను జపాన్‌లో విడుదల చేసిన క్రమంలో రాజమౌళి.. జపనీస్ వీడియో గేమ్ క్రియేటర్ హిడియో కోజిమానిని కలిశారు. అయితే మహేశ్‌తో సినిమా కోసం ఈయన కలిసి పని చేస్తారని అప్పట్లో చర్చ జరిగింది.

కానీ ఇప్పుడు అది అవాస్తవమని తేలింది. కోజిమా సృష్టించిన 'డెత్ స్టాండింగ్ 2'లో రాజమౌళితో పాటు ఆయన కుమారుడు కార్తికేయా కనిపించారు. ఇంటర్‌నేషనల్ వీడియో గేమ్‌లో కలిపించిన పాన్ వరల్డ్ స్టార్ అయిపోయారు రాజమౌళి. అంతేకాక వీడియో గేమ్‌లో కనిపించిన తొలి భారతీయ సెలబ్రిటీగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ వీడియో గేమ్‌లో రాజమౌళి కనిపించిన క్లిప్ ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.ఇక మహేశ్ బాబుతో రాజమౌళి గ్లోబ్ ట్రాటింగ్ జంగిల్ అడ్వెంచర్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్, ఒడిశాలో ఈ సినిమా కొంత షూటింగ్ జరిగింది. త్వరలో మరో షెడ్యూల్ షూటింగ్ కోసం టీమ్ కెన్యాకు వెళ్లనున్నారని తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా కోసం సినీ చరిత్రలోనే రూ.50 కోట్లు పెట్టి అత్యంత ఖరీదైన వారణాసి సెట్‌ని హైదరాబాద్‌లో నిర్మిస్తున్నారని టాక్ వినిపిస్తోంది.



# రాజకీయాలపై అవగాహన లేదు

## విజయ్ ఆంటోనీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



ప్రముఖ నటుడు విజయ్ ఆంటోనీ తన రాజకీయ ప్రవేశంపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. తనకు రాజకీయాలపై పెద్దగా అవగాహన లేదని, ప్రస్తుతానికి ఆ దిశగా ఆలోచనలు లేవని స్పష్టం చేశారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'మార్గన్' సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.రాజకీయ ప్రవేశం గురించి విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ... "నటీనటులు ఏదో ఒక సమయంలో రాజకీయాల్లోకి రావాలన్న నియమమేమీ లేదు. ఒకవేళ ప్రజాసేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి అడుగుపెట్టినా, వారికి ప్రజల నుంచి పూర్తి మద్దతు లభించాలి. అప్పుడే వారు అధికారంలోకి రాగలుగుతారు. నిజం చెప్పాలంటే, నాకు రాజకీయాలపై అంతగా అవగాహన లేదు. కేవలం ఫేమ్ ఉంది కదా అని రాజకీయాల్లోకి ప్రవేశించలేం. ముందుగా ప్రజల సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకోగలగాలి" అని అన్నారు.ఇదే సమయంలో మాదకద్రవ్యాల కేసులో నటుడు శ్రీకాంత్ అరెస్ట్ కావడం పట్ల కూడా విజయ్ ఆంటోనీ స్పందించారు. సినీ పరిశ్రమలో డ్రగ్స్ వాడకం అనేది కొత్త విషయం కాదని, ఈ సమస్య చాలా కాలంగా ఉందని ఆయన ఆరోపించారు. ఎంతోమంది మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాంత్‌కు సంబంధించిన కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని, ఇందులో నిజానిజాలు త్వరలోనే వెలుగులోకి వస్తాయని ఆయన తెలిపారు.విజయ్ ఆంటోనీ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'మార్గన్'. లియో జాన్‌పాల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాతో విజయ్ మేనల్లుడు అజయ్ ధీషన్ ప్రతినాయకుడిగా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో సముద్రఖని, దీప్షిక తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## కోలీవుడ్ ను కుదిపేస్తున్న డ్రగ్స్ కేసు..

# మరో నటుడి కోసం పోలీసుల గాలింపు

చెన్నై: తమిళ సినీ ఇండస్ట్రీని డ్రగ్స్ కేసు కుదిపేస్తోంది. పలువురు సినీ నటులు, సంబంధిత వ్యక్తులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు సమాచారం అందుకున్న చెన్నై నార్కోటిక్స్ ఇంటలిజెన్స్ పోలీసులు.. వారిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. ఇప్పటికే డ్రగ్స్ కేసులో నటుడు శ్రీరామ్ ను పోలీసులు అరెస్టు చేశారు. మాజీ ఎఐఎడిఎంకె కార్యనిర్వాహకుడు ప్రసాద్ నుండి డ్రగ్స్ కొన్నట్లు ఆరోపణలు రావడంతో శ్రీరామ్‌ను అదుపులోకి తీసుకున్నారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆయన రక్త నమూనాలు సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించగా.. డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. దీంతో శ్రీరామ్ ను అరెస్టు చేసి విచారించారు. ఆయన ఇచ్చిన సమాచారంతో మరో నటుడు కృష్ణ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో మొదట విచారణకు వచ్చిన నటుడు కృష్ణ తర్వాత పరారైనట్లు సమాచారం. తమిళ యువ దర్శకులు, మ్యూజిక్ డైరెక్టర్లతో కృష్ణకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు.. ఆయనను పట్టుకునేందుకు ఐదు ప్రత్యేక బృందాలను రంగలోకి దించారు. కాగా, టాలీవుడ్ నటులతోనూ కృష్ణకు సన్నిహిత సంబంధాలు తెలుస్తోంది.

## ఇటు 'విరాటపాలెం' సిరీస్ రిలీజ్ ఆపాలంటూ కోర్టుకి వెళ్లిన ఈటీవీ విన్




జీ 5 ఓటీటీలో ఈ నెల 27వ తేదీ నుంచి 'విరాటపాలెం –పీసీ మీనా రిపోర్టింగ్'నే సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఇందుకు సంబంధించిన ప్రమోషన్స్ కొన్ని రోజులుగా నడుస్తున్నాయి. పోలూరు కృష్ణ దర్శకత్వం వహించిన ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ లో, అభిజ్ఞ – చరణ్ లక్కరాజు ప్రధానమైన పాత్రలను పోషించారు. 1980లలో .. ఒక మారుమూల గ్రామంలో నడిచే కథ ఇది. ఆ గ్రామంలో పెళ్లి చేసుకోవాలనుకున్న యువతులు, పెళ్లికూతురుగా ఉండగానే అనుమానాస్పదంగా చనిపోతూ ఉంటారు. అందుకు కారణం ఏమిటనేది ఎవరికీ అర్థం కాదు. తమ గ్రామానికి అదొక శాపం కావొచ్చని నమ్ముతారు. అలాంటి పరిస్థితుల్లో ఆ ఊరికి ఒక లేడీ కానిస్టేబుల్ వస్తుంది. ఆమె రాకతో ఏం జరుగుతుందనేది కథ. అయితే ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ ను నిలిపివేయాలని కోరుతూ, ఈటీవీ విన్ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తమ ఫ్లాట్ ఫామ్ పై త్వరలో విడుదల కానున్న 'కానిస్టేబుల్ కనకం' కథతోనే 'విరాటపాలెం' సిద్ధమైందనే విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. 'కానిస్టేబుల్ కనకం'గా వర్ష బొల్లమ్మ నటించిన ఈ సిరీస్ కి, ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించాడు. మరి ఒకే కథతో రూపొందిన ఈ రెండు సిరీస్ ల విషయం ఎటువైపు వెళుతుందో చూడాలి.